

## వర్తక, వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఆర్య వైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు తగిన కార్యాచరణ త్వరలో ప్రకటిస్తా..
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

3వ పేజీలో..

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 08, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# కేసీఆర్‌ను గద్దె దించే సత్తా ఎవరికీ లేదు



### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- 10కి 10స్థానాలు మావే
- కేసీఆర్‌కు అండగా ఉండాలి
- ప్రజా వ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- మంచుకొండ బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో నామ
- జిల్లాలో నామ విస్తృత పర్యటన

ఖమ్మం, మే 07, కెరటం న్యూస్

కేసీఆర్‌ను గద్దె దించే సత్తా తెలంగాణలో ఎవరికీ లేదని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రఘునాథపాలెం మండలం మంచుకొండలో ఆదివారం జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశంలో నామ మాట్లాడారు. ఎవరెన్ని కలలు గన్నా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో 10 కి 10 సీట్లు సాధించి, కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని నామ అన్నారు. ప్రజా, నిరుద్యోగ, పేదల వ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రానున్న ఎన్నికల్లో మాయ, మోసపు మా టలు చెప్పే వారికి బుద్ది చెప్పాలన్నారు.రాష్ట్రం అభివృద్ధి గురించి పట్టించుకోకుండా, ఢిల్లీలో రాష్ట్రం గురించి మాట్లాడడం చేతగాని వారు ఇక్కడకొచ్చి మాయమాటలు చెబుతున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.కేంద్రంలోని ప్రజా, పేద, నిరుద్యోగ, మహిళా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని నామ పిలుపునిచ్చారు.కేసీఆర్ చలువ వల్లే నేడు తెలంగాణా దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. అభివృద్ధిలో

మిగతా 2లో..



# ఉద్యమ నినాదాలన్నీ కేసీఆర్ ఇంటికే..

- నీళ్ళు గజ్వేల్ ఫాంహౌస్‌కి
- నిధులు, నియామకాలు కేటీఆర్, కవిత, సంతోష్ రావులకు
- 8న సరూర్ నగర్లో యువ సంఘర్షణ సభ
- ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ
- తెలంగాణ ఆకాంక్ష సాధనకు ప్రియాంక
- పాదయాత్ర ద్వారా సభకు చేరుకోనున్న సీఎల్పీ నేత
- విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేసి ఉద్యమ నినాదాలన్ని కేసిఆర్ ఇంటికే పరిమితం అయ్యాయని పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ మహమ్మద్ జావేద్ ఆరోపించారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో మన ఉద్యోగాలు, కొలువులు, నియామకాలు మనకు రాలేదని.. మిగతా 2లో..

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- రూ.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

3 లో



## కేసీఆర్‌ను గద్దె దించే సత్తా

# ఎవరికీ లేదు



(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణా దూసుకుపోతుందన్నారు. తాము అనుభవిస్తున్న పదవులు కార్యకర్తలు పెట్టిన భిక్షేనని, రానున్న ఎన్నికల్లో అంతా సమైక్యంగా పార్టీ అభ్యర్థుల ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.కేసీఆర్ ను అండగా ఉండి, మూడోసారి ముఖ్యమంత్రి గా చేసుకోవాలని అన్నారు. చిన్న చిన్న విభేదాలున్నా పక్కకు పెట్టి, పార్టీ లక్ష్యాన్ని సాధించుకోవాలన్నారు.పంగిడి వెళుతున్నానని, మీటింగ్ చూసి, ఆత్మీయులను కలిసి, మాట్లాడి పోదామని వచ్చానని, నన్ను ఎవరూ పిలవకపోయినా ఆత్మీయుల కోసం సమావేశానికి వచ్చానని నామ పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షులు వీరునాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, నల్లమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వీరునాయక్, కుర్రా భాస్కర్ రావు,చిత్తారు సింహాద్రి యాదవ్, బాణాల వెంకటేశ్వర్లు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

**కొత్త జంటలకు నామ ఆశీర్వాదం..:** ఈ సందర్భంగా ఎంపీ నామ తన పర్యటనలో భాగంగా పలు కొత్త జంటలకు ఆశీర్వదించారు. వెంకటగిరి కన్వెన్షన్ లో పాలువాయి పాండురంగారావు-వజ్రమ్మ దంపతుల కుమార్తె శ్రీ లక్ష్మీ ప్రసన్న-సుకేష్ జంటను దీవించారు. తర్వాత సప్తపది కల్యాణ మండపంలో కాకాని అనిల్-స్వాతి, స్వర్ణ భారతిలో మౌనిక్-రజని జంటని, ఆశీర్వదించారు. తర్వాత కొణిజర్ల మండలం గద్దల గూడెంలో చీకటి రాంబాబు గారి కుమారుడి పంచకట్టు వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**దైవ కార్యాలకు హాజరు..:** ఖమ్మం రూరల్ మండలం పొలిశెట్టిగుడెం లో రామాలయం గుడి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రఘునాథపాలెం మండలం పంగిడిలో జరిగిన ఆంజనేయ, రామాలయం ధ్వజ స్తంభ ఏర్పాటు కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

**నేలకొండపల్లిలో..:** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు. ఆపరేషన్ చేయించుకొని, మండ్రాజుపల్లిలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీడీసీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ ను నామ పరామర్శించారు.ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం యం. కొత్తూరు లో వజ్జా వెంకట రామారావు కుటుంబాన్ని నామ పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట రామారావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, సర్పంచ్ లు నెల్లూరి లక్ష్మీ, దండా పుల్లయ్య, డీసీఎం ఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, సంబూరి సత్యనారాయణ, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



---

## ఉద్యమ నినాదాలన్నీ

# కేసీఆర్ ఇంటికే..

(మొదటి పేజీ తరువాయి..)

మనం ఉద్యమించాం. మన రాష్ట్రం మనకు కావాలని నినదించాం. మా కొలువులు మా రాష్ట్రంలోనే మాకొస్తాయని మన విద్యార్థి లోకం గొంతెత్తింది. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్నామని గుర్తించిన సోనియమ్మ మన రాష్ట్రం మనకిచ్చిందని గుర్తు చేశారు.సొంత రాష్ట్రం అయితే వచ్చింది కానీ.. పాలకులు మాత్రం పరాయివాళ్లయ్యారనీ, సొంత రాష్ట్రంలో తొమ్మిదన్నరేళ్లుగా కొలువుల కోసం నిరుద్యోగులు, విద్యార్థులు, యువత మళ్లీ పోరుబాట బట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. మన రాష్ట్రంలో మన ఉద్యోగాల కోసం.. మన బిడ్డలు మళ్లీ తండ్లాటకు దిగడం అత్యంత దురదృష్టకరంమని అన్నారు. కల్లబొల్లిమాటలు, ఉత్తుత్తి హామీలతో అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు.. నేడు దొరల పాలన చేస్తున్నారని అన్నారు.ఆనాడు రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, తల్లి సోనియమ్మ బిడ్డ ప్రియాంకగాంధీ నేడు మన విద్యార్థులు, నిరుద్యోగుల కోసం మరోసారి జంగ్ సైరన్ మోగించేందకు హైదరాబాద్ నడిబొడ్డుకు వస్తోందని రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయి.. కొలువులు వస్తే ఆత్మగౌరవంతో జీవించవచ్చు అని ఆశించి భవిష్యత్ తరాలకు బాటలేసే నిర్ణయాధికారంలో మనమే ఉంటాం అనుకున్నామని అన్నారు.కానీ నోటిఫికేషన్లను.. నిరుద్యోగుల లక్ష్యాలను.. కేసీఆర్ లక్షలకు అమ్ముకుంటుంటే.. తెలంగాణ ఇచ్చిన సొనియమ్మ బిడ్డ.. ప్రియాంకగాంధీ.. నిరుద్యోగుల పక్షాన ఉద్యమ భేరీ మోగిస్తోందని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో నీళ్లు రావు.. .. నిధులు లేవు.. నియామకాలు ఊసే లేదు అన్నట్లుగా ఉంది. నీళ్లు గజ్వేల్ ఫామ్ హౌస్ కు.. నిధులు కేటీఆర్, హరీష్, కవిత, సంతోష్ రావుకు.. నియామకాలు మొత్తం కుటుంబానికి మాత్రమే చెందాయని విమర్శించారు. ఉద్యోగాలంటే కేసీఆర్ కుటుంబానికి రావడం కాదు.. కొలువులంటే ఎన్నికల్లో ఓడిపోయిన కవితకు దొడ్డిదారిని ఎమ్మెల్సీ కొలువు ఇవ్వడం కాదు.. సమస్త తెలంగాణ బిడ్డలకు కొలువులు రావాలి. ప్రతి ఏడాది నిరుద్యోగుల కోసం ఉద్యోగ కేలండర్ ద్వారా నోటిఫికేషన్లు విడుదల కావాలి.. అప్పుడే తెచ్చుకున్న తెలంగాణకు సార్థకత ఏర్పడుతుందని అన్నారు.మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన వర్సిటీ విద్యార్థుల కోసం, నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చెప్పేందుకే ప్రియాంక గాంధీ వస్తున్నారు. నాలుగు కోట్ల ప్రజల కోసం సొంత పార్టీ నాశనం అవుతుందని తెలిసినా అమ్మ సోనియా గాంధీ మన రాష్ట్రం మనకిచ్చారు. ఆ రాష్ట్ర ఫలాలను మళ్లీ మనకు అందించే ప్రయత్నంలో ఆ అమ్మ బిడ్డ మనకు తోడుగా అడుగేస్తోందని అన్నారు. రండి కదలిరండి.. చేయిచేయి కలిపి.. సరూర్ నగర్ స్టేడియంకు పోటెత్తుదామని కార్యకర్తలకు, నిరుద్యోగులకు, అభిమానులకు, మానవతావాదులకు, ప్రజాస్వామ్య వాదులకు, నగర కార్పొరేటర్లకు పిలుపునిచ్చారు.వరంగల్ లో రైతులకు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించగా, సరూర్ నగర్లో ప్రియాంక గాంధీ నిరుద్యోగ డిక్లరేషన్ ను ప్రకటించ సున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు సైదులు నాయక్, వెంకటేశ్వర్లు, భారతి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీలు నామా నాగేశ్వరరావు, రవిచంద్రతో కలిసి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పోలిశెట్టిగూడెంలో సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణా భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావుతో కలిసి వారు హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చారణాలతొ ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పూలుజల్లి, కొబ్బరికాయలు కొట్టి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్స్ ఏర్పాటు చేసిన ఓ ప్రయవేటు వారు ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు గారితో కలిసి రిబ్బన్ కత్తిరించి, కేక్ కట్ చేసి కన్సెల్టెన్సీ ఆఫీసును ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి (కమ్మ సంఘం) ఫంక్షన్ హాలులో ఉదయం జరిగిన మౌనిక్, శ్రీవెంకట రజనిల వివాహానికి ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు గారితో కలిసి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగ రంలోని సప్తపది ఏసీ ఫంక్షన్ హాలులో జరిగిన కృష్ణ వంశీ, దుర్గా హరిణిల పెళ్లికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయ కులు నామా నాగేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీస్సులు అందజే శారు. వారి కుటుంబ సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి హృద యపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కా ర్యక్ర మంలో వారి వెంట వివిధ ప్రజాప్రతి నిధులు, పార్టీ ము ఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వర్తక, వ్యాపారుల వ్యాపారానికి కాపలదారుడిగా నిబద్ధతో పని చేశాం

## జిల్లా ఆర్య వైశ్యులు ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని వర్తక, వ్యాపారుల వ్యాపారానికి కపాలదరుడిగా ఉంది నిబద్ధతో పని చేశామన్నారు. మా నాన్న నాకు ఇచ్చిన అస్తి ఆర్య వైశ్యులు అని స్పష్టం చేశారు. ఒకప్పుడు దుర్భరమైన స్థితిలో ఉన్న ఖమ్మం త్రీ టౌన్ నేడు అద్భుతంగా అభివృద్ధి చెందిన విషయం గుర్తు చేశారు. దశాబ్దాల నాటి నుండి వివక్షకు గురైన త్రీ టౌన్ ను నేడు రోడ్లు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ, పార్కులు, వాకింగ్ ట్రాక్ లు, కుడళ్ళ అభివృద్ధి, మార్కెట్ లు, గాంధీ చౌక్ అభివృద్ధి, వీధి వ్యాపారుల ప్రాంగణాలు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి ఇలా అనేక పనులు చేశామని గుర్తు చేశారు. ఎన్నికైన నాటి నుండి వర్తక వ్యాపారుల వద్ద నుండి ఒక్క కర్చీఫ్ కూడా తీసుకోలేదని, ఆ సంస్కృతి లేదని, కేవలం వర్తక వ్యాపారుల అభివృద్ధి మాత్రమే కోరుకునే అభిమతం మా నాన్న గారు నాకు ఇచ్చారని అన్నారు. మీరు చేస్తున్న విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ గారు ఆర్య వైశ్య కార్పోరేషన్ ఎర్పాటు చేయడానికి, అందుకు తగు కార్యాచరణ చేశారని త్వరలోనే దాన్ని ప్రకటిస్తానని చెప్పారు. సంఘం నాయకుడు కొత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, వనమా సూరి, వేములపల్లి వెంకటేశ్వరరావు, దేవత అనిల్, కురువెల్ల ప్రవీణ్, వనమా విశ్వేశ్వరరావు, రాయపూడి వెంకట రామారావు, వదినేపల్లి శ్రీనివాసరావు, నరేష్, వర్తక, వ్యాపారులు, పుర ప్రముఖులు తదితరులు ఉన్నారు.



# గుండెపోటుతో సీపీఎం సానుభూతిపరురాలు మృతి

## నివాలర్పించిన పలువురు నాయకులు

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

మండల పరిధిలోని నాయుడుపేట గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సానుభూతిపరురాలు జోగినేని జయమ్మ (65)గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఏబిఎన్ ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ తాళ్లూరి పుల్లారావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకట్, యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి,రాష్ట్ర నాయకులు దుర్గా భవాని, సీపీఎం మధిర ఇంచార్జ్ పాలడుగు భాస్కర్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్,సీపీఎం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రామిశెట్టి విజేత,సీపీఎం జిల్లా కమిటి సభ్యులు షేక్ బషీరుద్దీన్ లు ఆమె మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి భర్త సీపీఎం సీనియర్ నాయకులు జోగినేని సత్యనారాయణ,వారి కుమారులు కిరణ్,కిషోర్ లను ఓదార్చారు. జయమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాలర్పించిన వారిలో సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ,పి. మోహన్ రావు,పుల్లయ్య,ఐకేపి ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.





# నాయకులను పరామర్శించిన నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



వివిధ హాస్పిటల్స్ లో అనారోగ్యానికి గురి అయి చికిత్స పొందుతున్న పార్టీ జిల్లా నాయ కులు టి కృష్ణ, ఏక్సిడెంట్‌లో కాలుకు ఫ్రాక్చర్ అయినా పార్టీ వైరా టౌన్ కార్యదర్శి సుధాకర్ ను CPM పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, నవీన్ రెడ్డి, కాంపాటి వెంకన్న పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. వారికి వైద్యం చేస్తున్న డాక్టర్లను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారు వెంటనే కోలు కోవాలని, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలి అని వారు ఆకాంక్షించారు.

# రూ.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్**



ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో రూ. 80 లక్షల సుడా నిధులతో నిర్మించిన సిసి రోడ్స్ లను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఇప్పటికే నగరంలో ప్రతి డివిజన్ లో పూర్తి స్థాయిలో అన్ని రోడ్లు సీసీ లుగా మార్చమని, మిగిలి ఉన్న అరకొర రోడ్లు సైతం సుడా నిధులతో వెసుకున్నామని, అవసరం అయిన చోట ప్రజల విజ్ఞప్తి మేరకు రోడ్లు వేస్తామని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. నగరాభివృద్ధిలో భాగంగా డివిజన్ లో చేపట్టాల్సిన ప్రతి పనిని పూర్తి చేస్తామని అన్నారు. నగరంలోని 2వ డివిజన్ పాండురంగాపురం లో రూ.20 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. నగరంలోని 3వ డివిజన్ జయ నగర్ కాలనిలో రూ. 20 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. నగరంలోని 9వ డివిజన్ బై పాస్ రోడ్ లో రూ. 20 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. నగరంలోని 11వ డివిజన్ కవిరాజ్ నగర్ లో రూ. 20 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. మొత్తం నాలుగు డివిజన్లలో మిగిలి ఉన్న సీసీ రోడ్స్ లను రూ. 80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించామన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, %ూవీజ% చైర్మన్ శ్వేత, అదనపు మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు %ంఎ% జాన్ భీ, సరిపుడి రమాదేవి సతీష్, నగాండ్ల కోటి, మలీదు వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్లయ్య, కొనకంచి ప్రసాద్, నర్రా వెంకటేశ్వర్లు, పగడాల నాగరాజు, నాగుల్ మీరా, ఫయాజ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# రాబోయే ఎన్నికల్లో టిడిపి క్రియాశీలకంగా మారనుంది





### జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు

### హామీలను మరిచిన కేసీఆర్ ను గద్దె దించాలి

### నన్నూరు నర్సిరెడ్డి టిడిపి జాతీయ అధ్యక్షులు

సత్తుపల్లి, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ 119 అసెంబ్లీ స్థానాలకు టిడిపి పార్టీ పోటీ చేస్తుంది, ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి వెంకటేశ్వర్లు తెలుగు దేశం కుటుంబ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో రాష్ట్రంలో అధికార సాధించాలి కాసాని వీరేశం గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీకి పూర్వవైభం తీసుకురావాలి, తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు పొగాకు జయరామ్ విశ్వవిఖ్యాత నట సౌరభముడు నందమూరి తారకరామారావు భారతరత్న అవార్డు ప్రకటించాలి, డాక్టర్ కూరపాటి వెంకటేశ్వర్లు పేదరిక నిర్మూలన ధ్యేయంగా పనిచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జయరాం తెలంగాణ రాష్ట్రంలో హామీలు మరిచిన కేసీఆర్ ను గద్ద దింపేందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, సత్తుపల్లి పట్టణ పరిధిలోని అంతకుముందు పట్టణ శివారు నుంచి భారీ ర్యాలీ నడుమ స్థానిక మున్సిపాలిటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా చేరుకున్నారు, స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ నందు డాక్టర్ కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఖమ్మం పార్లమెంటరీ పరిధిలోని మినీ మహానాడులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు గడుస్తున్న కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, నిధులు నియమకాలు, నిరుద్యోగ భృతి రాలేదని, హామీలు నెరవేర్చలేని ప్రభుత్వాన్ని కెసిఆర్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దతించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, తెలంగాణ రాష్ట్ర ముత్తే బంగారు తెలంగాణ చేస్తానన్న కేసీఆర్ మాటలు గాలి మాటలుగానే మిగిలాయని, నిధులేము వల్ల సొంత ఇంటికి చేరాయని ఉద్యోగాలు హరీష్ రావు కేటీఆర్ కెసిఆర్ కు వచ్చాయని ప్రజలకు ఏమీ రావని ఈ సందర్భంగా ఆయన దుయ్యబట్టారు, రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కుటుంబ సభ్యులంతా కలిసికట్టుగా పనిచేసి టిడిపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో క్రియాశీలకంగా మార్చే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, అనంతరం జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీ ఎక్కడున్నదని వారికి రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో 17 పార్లమెంటు 119 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల నిలిపి టిడిపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తమ సత్తా నిరూపిస్తుందని అది సత్తుపల్లి నుంచే ప్రారంభం అవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో రేపు టిడిపి పార్టీ గెలుపొంది ముఖ్యమంత్రి స్థానాన్ని ఏర్పరచటానికి టిడిపి పార్టీ క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు, రాష్ట్రంలో టిడిపిది అధికారంలో తేవటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందరి కలిసికట్టుగా టిడిపి పార్టీకి పూర్వవైభం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, హైదరాబాద్ గోషా మాల్ టిడిపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న డాక్టర్ యేసు రావు మాట్లాడుతూ, టిడిపి పార్టీ హయాంలోని సామాన్యుని సైతం అసెంబ్లీకి పంపిన ఘనత తెలుగుదేశం పార్టీకే తగ్గిందని, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు టిడిపి పార్టీ సముచిత స్థానం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, కాసాని జ్ఞానేశ్వర్ రావు సారధ్యంలో దక్కిందన్నారు, కాసాని వీరేశం మాట్లాడుతూ, గత టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించి, ప్రజలతోపాటు కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ఈ సందర్భంగా మినీ మహానాడులో పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పోలీటీ బ్యూరో సభ్యులు, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశీ విశ్వనాథం, వాసిరెడ్డి విశ్వనాథం, కాసాని కృష్ణమోహన్, అశోక్, చంద్రహాసన్, ఝాన్సీ రాణి, స్థానిక నాయకులు బోంతు శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ, కోటా సత్యనారాయణ, మోరంపూడి రవి, జూపార్టీ పాపారావు ,నాయుడు కోటి, మన్నేని నాని, కంచర్ల వెంకటేశ్వరరావు, నియోజకవర్గాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తాను : మంత్రి పువ్వాడ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రారంభం నుంచి చాలీచాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3,874 మంది ఉపాధిహామీ ఉద్యోగులు పనిచేస్తున్నామని, వారందరికీ ప్రభుత్వం పే స్కెల్ వర్తింపజేసేందుకు కృషి చేయాలని ఉద్యోగులు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కోరారు. ఇందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పందిస్తూ ఉపాధిహామీ హామీ ఉద్యోగుల పే స్కెల్ సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఉపాధిహామీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ ఉద్యోగుల పే స్కెల్ సమస్య టీఎన్జీవో కేంద్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తాం. జిల్లా జే ఏ సి చైర్మెన్ టీఎన్ జీ ఓ జిల్లా అధ్యక్షులు అప్జల్ హసన్ ఉపాధిహామీ ఉద్యోగుల పే స్కెల్ వర్తింపు సమస్య గూర్చి గతంలో కూడా టీఎన్జీవో కేంద్ర సంఘం దృష్టికి తీసుకెళ్ళాం. మరోసారి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సహకారం తో, టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్,మారం జగదీష్ ల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీఎన్జీవో యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్. అప్జల్ హసన్ అన్నారు. ఉమ్మడి జిల్లాల లో పని చేస్తున్న ఉపాధిహామీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి వర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్. అప్జల్ హసన్, ఆర్. వి. ఎస్ సాగర్ మరియు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస రెడ్డి, రైటర్డ్ ఎంపిడిఓల అధ్యక్షులు నవాబు పాషా,ఉపాధి హామీ ఉద్యోగుల జిల్లా జేఏసీ చైర్మన్ కోటయ్య,భద్రాద్రి జిల్లా జేఏసీ అధ్యక్షులు సుధాకర్,రాష్ట్ర జేఏసీ కో చైర్మెన్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.



# కడుపుబ్బ నవ్వించిన వంద నవ్వుల విందు

ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్



నవ్వు నాలుగు విధాల చేటు... ఇది గతం....నవ్వు నలభై విధాల గ్రేటు... ఇది వాస్తవం..... నవ్వటం ఒక భోగం. నవ్వించడం ఒక యోగం... నవ్వలేకపోవడం ఒక రోగం... అన్న హాస్య రచయిత, దర్శకుడు జంధ్యాల మాటలను సార్థకం చేస్తూ ఆదివారం నాడు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన " వంద నవ్వుల విందు" కార్యక్రమం ఆద్యంతం హాస్యాన్ని పండించింది. ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించు కొని "స్టార్ మా" లాఫ్టర్ ఫన్ విజేత మొగిలి గుణకర్ నేతృత్వంలో "మొగిలి ఎంటర్టైన్మెంట్స్ " "ఆధ్వర్యం లో జరిగిన ఈ నాన్ స్టాప్ నవ్వుల హంగామా ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది.. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన బుల్లితెర , సినీ రంగాల ప్రముఖ హాస్యనటులు చేసిన హాస్యం ప్రేక్షకులను నువ్వుల జల్లులల్లో ముంచెత్తాయి. జీ తెలుగు "కామెడీ ఖిలాడీలు " ఈటీవీ ప్లస్ "గ్యాంగ్ లీడర్ "ఫేమ్ డేవిడ్ రాజ్, కుమారి (బండోడు – గుండమ్మ) కామెడీ స్కిట్లు , ఈశ్వర్ బహదూర్, రమేష్ హాస్య వల్లరి , ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ బాబా షరీఫ్ స్టాండ్ ఆఫ్ కామెడీ, నల్లగట్ల కిషోర్, వరుణ్ మిమిక్రీ నవ్వుల వాన కురిపించారు. ప్రత్యేక ఆకర్షణగా ఫైర్ రవి జగ్లింగ్ షో, జూనియర్ బాలయ్య, జూనియర్ రామ్ చరణ్ నిలిచారు , ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా వేల్పుల విజేత వ్యవహరించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న మిత్ర గ్రూప్ చైర్మన్ కురవెల్ల ప్రవీణ్ మాట్లాడుతూ ఇరవై మూడేళ్లుగా కమెడియన్ గా రాణిస్తూ అందర్నీ నవ్విస్తున్న మొగిలి ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. , డాక్టర్ నాగబర్తిని రవి మాట్లాడుతూ ప్రముఖ హాస్య నటులు బ్రహ్మానందం చే.. లాఫ్టర్ ఫన్ విజేతలుగా బహుమతి పొందిన మొగిలి గుణకర్ కమెడియన్ గా , నటుడుగా సినిమాలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశిష్టాధితులుగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, వేముల రవికుమార్ , డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు , అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, ప్రముఖ న్యాయవాది జాబిశెట్టి పాపారావు, బండి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ గాయనిమణి శ్రీలత పుసులూరి, ప్రముఖ భక్తి పాటల గాయకులు నాగసాయి వ్యవహరించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

### 116మందికి గాను రూ.42.69 లక్షలు.. నేటి వరకు 4839 మందికి గాను రూ.20.70 కోట్లు పంపిణీ.

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్ కి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను వీడీఓస్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఖమ్మం నియోజకవర్గం నుండి దరఖాస్తు చేసుకున్న 116 మందికి మంజూరైన చెక్కులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వయంగా పంపిణీ చేశారు. 116మందికి గాను రూ. 42.69 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. నేటి వరకు 4839 మందికి గాను రూ. 20.70 కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న వారికి ముఖ్యమంత్రి కేసీఅర్ గారు పెద్ద మనసుతో ఇంత పెద్ద మొత్తంలో నగదు ను అందిస్తూ వారి కుటుంబాలను ఆదుకున్నరని అన్నారు.

# పీపుల్స్ మార్చ్ కు నీరాజనం

## అబ్దుల్లాపూర్మెట్ లో భారీగా ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**పాదయాత్ర నుండి, కెరటం న్యూస్ ప్రతినిధి**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం 52వ రోజు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలం గుంతపల్లి గ్రామం నుంచి మొదలైంది. గుంతపల్లి, లస్కర్ గూడ, అబ్దుల్లాపూర్మెట్, రామోజీ ఫిలిం సిటీ , పెద్ద అంబర్పేట్, హయత్ నగర్, వ-నస్థలిపురం లో ఎల్బీనగర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలు పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలువేసి భట్టి విక్రమార్కకు శాలువా కప్పి



ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా లష్కర్ కూడా అబ్దుల్లాపూర్మెట్ తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రజలను కలిసి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు అందుతున్న తీరు గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రసంగించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెనక్కి తీసుకోవడం దుర్మార్గమని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని సుమారు పదివేల ఎకరాలు భూమిని తీసుకొని పేదలకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల నుంచి తీసుకున్న భూమిని తిరిగి వారికి అప్పగించి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పేదలకు రావాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యల కంటే ప్రభుత్వ భూముల పైన ఎమ్మెల్యేకు ఎక్కువగా మక్కువ ఉన్నదని ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాకుండా అడ్డుగా ఉన్న ఎమ్మెల్యేను తొలగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పేదలకు ఇందిరమ్మ ఇల్లు వేలకొలది ఇచ్చిన చరిత్ర తమ పార్టీకి ఉందన్నారు. పేదలకు ఇంటి స్థలాలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తుందని చెప్పారు. గతంలో మాదిరిగానే రేషన్ దుకాణాల్లో అమ్మహస్తం పథకం తీసుకొచ్చి తొమ్మిది రకాల నిత్యవసర సరుకులను ఇవ్వనున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యే భూకబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మనకు అవసరమా అని ప్రశ్నించారు. అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని ప్రధాన సమస్యలను జెడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్ సిఎల్పీ నేత భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు గతంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వ హామీ నెరవేరలేదన్నారు. బండ రావిరాలలో 268 సర్వే నెంబర్లు 209 మంది రైతులు భూములు కోల్పోయి పరిహారం కోసం 18 సంవత్సరాలు ఎదురు చూస్తూ 265 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని విన్నవించారు. మండలంలో 3700 మంది దళితులు ఉండగా కేవలం 17 మందికి దళిత బంధు ఇచ్చి మిగతా వారిని ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. 2020 సంవత్సరంలో పడిన ఆకాల వర్షాలకు మండలంలో 1500 ఎకరాల పంట పూర్తిగా నష్టం జరిగిందని ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి పరిహారం రైతులకు అందలేదని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం నిలదీయాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు. జిహెచ్ఎంసిలో 30 ఏండ్లుగా ఎన్ఎంఆర్ రోడ్ వైన్డింగ్ ఉద్యోగం చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క వినతిపత్రం ఇచ్చారు. తనతో పాటు జిహెచ్ఎంసి లో 42 మంది ఉన్నారని, ప్రభుత్వంతో మాట్లాడి మాకు రెగ్యులర్ చేయించాలని విజ్ఞప్తి చేశారు.







# మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

## తెలంగాణ మాజీ ఎంపీపీ తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు

**నేలకొండపల్లి , కెరటం న్యూస్**

మే డే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం మాజీ ఎంపీపీ తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చెన్నారం గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను భద్రతను కాలరాస్తుందని మండిపడ్డారు. రైతాంగం పండించిన పంట ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరలు చెల్లించడంలో పట్టించుకోని పాలకులు విత్తనాలు ఎరువుల ధరలను అడ్డగోలుగా పెంచి రైతులను అప్పుల ఊబిలోకి దించుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రజల మధ్య మతం పేరుతో కులం పేరుతో ఘర్షణలు సృష్టిస్తూ ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని గద్దె దించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పుసులూరి భాస్కరరావు, శాఖ కార్యదర్శి ఎస్కే మస్తాన్, కొవ్వూరు వెంకటేశ్వర్లు, నెల్లూరు నాగేశ్వరరావు, మంకెన బుచ్చయ్య, పగడాల నాగేశ్వరరావు, కుమ్మరి లక్ష్మయ్య, ఆవుల లక్ష్మీనారాయణ, తెలగమల్ల తిరుమలి, కొప్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునూరి కోటి రెడ్డి కి నివాళులు అర్పించిన, రాయల, సామినేని



**ముదిగొండ మే 7, కెరటం న్యూస్**

మండల పరిధి లోని మాదాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి ఉప్పునూరి వెంకట రెడ్డి తండ్రి చిన్న కోటి రెడ్డి మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాయల నాగేశ్వరావు,మరియు ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ . వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పసుపులేటి దవేంద్రం, విలువల పుల్లా రెడ్డి, కొమ్మినేని రమేష్, రెడ్డి మల్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పాడిశాల భద్రయ్య, మద్దినేని ప్రసాద్, ఎరబోలు సురేందర్ రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, మోర్తాల కోటిరెడ్డి, రామ భద్రయ్య,పాడిశాల నవీన్ కుమార్, మాదాసు గురవయ్య, తంగేళ్ల ఉపేందర్. కొత్తపల్లి నాగార్జున, తోట రామారావు, కాందిమల్ల వీరబాబు. మరియు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా నివాళులు అర్పించి ఉప్పునూరి వెంకట రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.